# అనగనగా ఒక కథ

జ్నం

# తల్లిప్రేమ

అడ్వొకేట్ అరుణాచలం కళ్లు తిరిగాయి- వచ్చినావిడకి తెల్లటి జుట్టు- **65** ఏళ్లు దాటిన వయసుని సూచిస్తోంది.

పళ్లు కూడా పెట్టుడు పళ్లే అనిపించేంత మిలమిల లాడుతున్నాయి. భూతద్దాల కళ్లద్దాలు- భర్తకి విడాకులు ఇవ్వడానికి వచ్చింది. ఈ వయసులో విడాకులు దేనికని..ఏంగ్జైటీ పెరిగింది..అరుణాచలానికి- కేసు గెలిపించకూడదని అసలు కేసే వేయకూడదని అనిపించింది కానీ ఆవిడ కథ వినడానికి ఉత్సాహం కలిగింది.



''చెప్పండి మామ్మా ఏంటి మీ ప్రోబ్లం''

''నన్ను మామ్మా అన్నావంటే- నువ్ నా ప్రోబ్లం అర్థం చేసుకోలేవు''

''పెద్దవారు- మీ మాటలు నాకు అర్థం కావట్లేదు. మీరు నేను ఏం చేయాలో చెప్పండి''

''చెప్పానుగా విడాకుల కేసని?''

''అదే కారణం కరక్ట్‌గా రాయాలి! తాతగారు ఏదన్నా కాని వయస్సులో కూడని పని చేస్తున్నారా- అనీ'' నసిగాడు అరుణాచలం.

''అతగానికి అలాంటి వ్యసనాలు లేవు. నిప్పులాంటి మనిషి!''

''ఆ...నిప్పు మిమ్మల్ని ఏమన్నా దహిస్తోందా..''

''ఆయనకి నేనంటే ప్రాణం''

''మీకూ ఆయనంటే ఇష్టంగా వుందే''

''ఇష్టం కాదు భక్తి- అయినా..విడాకులు కావాలి!!''

ఆవిడ కళ్లల్లో నీళ్లు తిరగటం గమనించాడు అరుణాచలం.

''మేము **50** ఏళ్ల పెళ్లిరోజు మొన్నే జరుపుకున్నాం- మా నాలుగో అమ్మాయి పెళ్లీడుకొచ్చింది''

★ ★ ★

రమణారావు రాజ్యలక్ష్మి ఏభయ్యో పెళ్లిరోజు ఉత్సాహంగా జరిపిస్తున్నారు కన్న సంతానం- ముగ్గురు అబ్బాయిలు

నలుగురు అమ్మాయిలు– అందరూ పండగలా.. యాగాల్తో హోమాల్తో నడిపించారు.

మళ్లీ మంగళసూత్రం కట్టించారు. దండలు మార్పించారు. తలంబ్రాలు కూడా పోయించారు.

రమణరావు రాజ్యలక్ష్మి పెళ్లి రోజుకన్నా సిగ్గుపడ్డారు.

పిల్లల ముందు పెళ్లంటే పెద్దవాళ్లకి సిగ్గుగా ఉంటుంది.




అదీ...ఏడుగురు సంతానం – శోభనం గదిలోకి చొరబడమంటే రాజ్యలక్ష్మి మరీ సిగ్గుపడిపోయింది. అల్లుళ్లూ కోడళ్లూ కొడుకులూ

## పెళ్లికూతురవుతున్న మాళవిక

**'చాలా బాగుంది' లాంటి సూపర్ హిట్ చిత్రం ద్వారా పరిచయమైన మాళవిక ఆ తర్వాత కొన్ని తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ ఎక్కువగా తమిళ తారగానే రాణిస్తూ వస్తోంది. ఆమధ్య వచ్చిన 'చంద్రముఖి'లో ఓ ముఖ్యపాత్రని పోషించిన మాళవిక ఇక జీవితంలో స్థిరపడదామనే నిర్ణయంతో కాబోలు పెళ్లి చేసుకోబోతోంది. సుధీష్ అనే బిజినెస్ మాగ్నెట్‌తో మాళవికకి ఇటీవలే నిశ్చితార్థం జరిగింది. అతి త్వరలోనే వీరి పెళ్లి బాజాలు మోగనున్నాయట.**



కూతుళ్లూ అందరూ వేడుకగా...ఆ పెళ్లి జరిపించినప్పుడు, పెళ్లికాని ఆఖరి కూతురు సునీతని చూస్తే మరీ ఇబ్బందిగా ఉంది రాజ్యలక్ష్మికి.

చుట్టాలూ...పక్కాలూ చాలామంది వచ్చారు. వచ్చిన వాళ్లల్లో ఒక పిల్లాడు సునీతని గమనిస్తున్నట్లు అర్థమై గుండె గుభేల్మంది సునీత కన్నతల్లి రాజ్యలక్ష్మికి.

కొంతసేపయ్యాక సునీత కూడా అతన్ని ఇష్టపడుతున్నట్లు అర్థమై..కుదుటపడింది ఆవిడ గుండె.

గదిలోకి తోయబడ్డ దంపతులు ముద్దులూ ముచ్చటలూ ఎలా ఉన్నా...సునీత పెళ్లే ప్రధానాంశంగా ముచ్చట్లు మొదలయ్యాయి.

ఆ తర్వాత రెండు రోజులూ సునీత పెళ్లి విషయం ఆలుమగల మధ్య కలత లేపింది.

సునీత ఇష్టపడిన...సునీతని ఇష్టపడిన గెస్ట్ గురించి ఇంట్లో..ఇంటిల్లిపాది ముందూ చర్చ పెద్ద రా..ద్ధాం..తం..గా...నే..నడిచింది.

భర్త రమణరావు, భార్య అభిప్రాయాన్ని పూర్తిగా వ్యతిరేకించాడు.

తమకన్నా కులం తక్కువవాడితో కూతురు పెళ్లికి ఒప్పుకునే సంప్రదాయం తనది కాదని తెగేసి చెప్పాడు.

రాజ్యలక్ష్మి అమ్మ మనసు ఎదురు తిరిగింది.

ఫలితంగా..భర్తనైనా వదిలేసి కూతురు ఇష్టాన్ని నిలబెట్టాలనుకుంది.

★★★

అరుణాచలం కథంతా తెల్సుకున్నాడు.

అతనికి 'తల్లిత్యాగం' అర్థమైంది.

కళ్లు చెమర్చాయి.

''అమ్మా..మీ కథ మీరు చెప్పినదానికన్నా చాలా అర్థమైంది– బాబాయ్‌గార్ని ఒక్కసారి పిలిచి సెటిల్ చేద్దాం...అవసరమైతే విడాకులు తీసుకోవచ్చు''

''సెటిల్ చేయడమంటే...సునీత పెళ్లి సెటిల్ చేయడం అని అర్థం చేసుకో..ఇదిగో నీ ఫీజుగా ఈ గాజులు ఉంచుకో.. ఆయన కేసు ఓడిపోతే ఈ మంగళ సూత్రాలు నాకుంటాయి. కేసు ఆయన గెలిస్తే మంగళసూత్రాలలో ఒక్కటే నా మెడలో ఉంటుంది– అది..మా పుట్టింటివారి వాటా!''

అరుణాచలంకి ఏం చెప్పాలో అర్థం కాలేదు.

కన్నతల్లి ప్రేమకి ఖరీదు కట్టే షరాబు లేడు అనిపించింది.

కట్టుకున్న తాళిని కూడా కన్నబిడ్డకోసం త్యాగం చేస్తానంటున్న మాతృమూర్తికి మొక్కి, కోర్టు కెక్కకుండా...ఆయనని ఒప్పించాలని లేదా సునీత ప్రేమకథకి ఫుల్‌స్టాప్ పెట్టించాలని అర్థం చేసుకున్నాడు.